క్లుప్తంగా

ఆదిత్య విద్యార్థులు ఎంపిక

టెక్కలి: స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు హ్యుండై మోటార్ ఇండియా కంపెనీకు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వర్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మెకానికల్ ఇంజినీరింగ్‌కు చెందిన ఈ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.5 లక్షల వేతనాలను అందజేస్తారని వెల్లడించారు.

'ఎస్టీలుగా గుర్తించాలి'

కోటబొమ్మాళి: తమను ఎస్టీలుగా గుర్తించాలని ఏనేటి కొండ కులస్తులు కోరారు. ఈ మేరకు మండలంలోని మహసాహెబ్‌పేటలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పులి ఈశ్వరరావు, పులి గణపతి, బడి పవన్‌కుమార్, దువ్వారపు దుర్గారావు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు



ఢిల్లేశ్వరరావును సన్మానిస్తున్న గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు రూరల్: విధి నిర్వహణలో చేసిన సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని డోకులపాడు సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి అన్నారు. గ్రామంలోని పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన రెయ్యి ఢిల్లేశ్వరరావును బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వడ్డి కరుణాకర్, పాఠశాల కమిటీ చైర్మన్ పి.మోహన్‌రావు, పార్టీ నాయకులు రామచంద్రుడు, మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ, పోలయ్య, స్నేహ కళామందిర్, జనసేవా సేవా సమితి, హెల్ప్ ది చిల్డ్రన్, ప్రేరణ, సైనిక సేవా దళ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలకు ప్రోత్సాహకాలు

పలాస: స్వచ్ఛ గ్రామాలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందిస్తుందని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం రిసోర్సుపర్సన్ పి.ఆనందరావు తెలియజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛ సర్వేక్షన్ శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఎంపీడీవో ఎన్.రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ, ఈవోపీఆర్డీ ఎం.వెంకటరావు, కార్యదర్శులు లండ శ్రీధర్, సుధాకర్, పి.సద్గుణబాబు, డి.రవి, ఎన్.మీనాకుమారి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పలాస: ఉద్దాన ప్రాంతంలోని ప్రజలు కిడ్నీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రెంటికోట పీహెచ్‌సీ వైద్యాధికారి సునీల్ సూచించారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో కిడ్నీ వ్యాధులపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే ఉచితంగా వివిధ రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం సీకేడీయూ పోస్టర్లను ఆవిష్కరించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్, ఇన్‌స్టిట్యూట్ గ్లోబల్ హెల్త్ సంయుక్తగా నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, సూపర్‌వైజర్లు సూర్యనారాయణ, లక్ష్మీపతి, ఎంపీటీసీ ఎం.పాపారావు, సర్పంచ్ తామాడ మదన్, స్వరూప, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

సోంపేట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరంగా జీవించవచ్చని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. గ్రామంలోని చెరువు వద్ద ఉపాధి వేతనదారులతో పారిశుద్ధ్య పనులు బుధవారం చేపట్టారు. చెత్తను చెత్త సేకరణ వాహనాలకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్నటువంటి ప్రధాన రోడ్లలో చెత్తను ప్రతిరోజూ తొలగించకుంటే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ అన్నారు. బుధవారం కేటీరోడ్డు, పాత జాతీయ రహదారి, డిగ్రీ కళాశాల రోడ్డు ల్లో పర్యటించి పర్యవేక్షించారు. వర్కర్స్, సూపర్ వైజర్లు సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్వీ శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

కంచిలి: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కొజ్జిరియా గ్రామ పంచాయతీలో రూ.3 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు సర్పంచ్ పాందల డిల్లీ ఆధ్వర్యంలో బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లడ్డు కేశవ్‌పాత్రో, జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, పార్టీ నాయకులు ప్రధాన లజపతి, జగదీష్, సత్యం, బి.సూర్యనారాయణ, పి.నరసయ్య, బి.సీతారాం, బి.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

కంచిలి: రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించడం వలన పెట్టుబడి ఖర్చు తగ్గి అధిక లాభాలు పొందవచ్చునని ఐసీఆర్‌పీ చిట్టిబాబు అన్నారు. మండలంలో జె.నారాయణపురం గ్రామంలోని మద్దిలి పార్వతి రైతు పొలంలో జీవామృతం తయారీ విధానాన్ని బుధవారం వివరించారు.

జన్మభూమి కమిటీలతో దోచుకున్నారు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పెదబడాంలో గడప గడపకూ మన ప్రభుత్వం

వజ్రపుకొత్తూరు రూరల్: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా రాష్ట్ర సంపదను చంద్రబాబునాయుడు దోచుకున్నారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని పెదబడాంలో సర్పంచ్ పీత మోహన్‌రావు అధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, వలంటీర్ల ద్వారా నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలియజేశారు. అటువంటి వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు, అతని దత్తపుత్రుడు కలిసి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామాలకు వెళ్లి వలంటీర్ వ్యవస్థ ద్వారా జరుగుతున్న మేలు గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరాలనే లక్ష్యంతో గడపగడపకూ వస్తున్నామని, అలాగే మరోవైపు జగనన్న సురక్ష కార్యక్రమం చేపడుతున్నామని తెలియజేశారు. అనునిత్యం ప్రజలకు మంచి చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాస్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పి.గురయ్యానాయుడు, కో–ఆప్షన్ సభ్యుడు మరడ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి తమ్మినాన శాంతారావు, మాజీ సర్పంచ్ కొర్రాయి గిరిబాబు, కొరాయి గోపి, కామేశ్వరరావు, కర్ణాకర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కేశపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు, రైతులకు విత్తనాలు, ఎరువులు వంటివి అవసరమైనప్పుడు మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం గ్రామంలోనే అన్ని పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమయ్యేందుకు సచివాలయం, ఆర్బీకే వంటి వ్యవస్థలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం స్థానికులు సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎం.చక్రవర్తి, సల్ల దేవరాజు, బుడత ప్రకాశ్‌నాయుడు, కొప్పల హేమంత్, బాగ మోహనరావు, నీలాపు చంద్రయ్య, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, బుడత మోహనరావులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా విజయ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- ఆనందపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

నందిగాం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని ఆనందపురంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు జరిగిన మేలును వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన పథకాలతో రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టిందని పేర్కొన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు చేయూతనిస్తున్నామని తెలియజేశారు. పేదలకు అనునిత్యం మేలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామంలోని 69 మందికి ఓటీఎస్ పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో సర్పంచ్ బాబూరావు, జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, నాయకులు ఆర్.ధర్మారావు, యర్ర చక్రవర్తి, కణితి నారాయణమూర్తి, సైలాడ లావన్న, కంచరాన శ్రీధర్, కోనారి రామారావు, కూన శాంతారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం

- కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికలతో టీడీపీ భూస్థాపితమవుతుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని కమలనాభపురంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. టీడీపీ అడ్రస్ గల్లంతవుతుందనే విషయాన్ని గ్రహించిన అచ్చెన్నాయుడు ఇటీవల నరసన్నపేటలో మతిభ్రమించి మాట్లాడాడని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లను టీడీపీలోకి రావాలని బతిమాలుతూ నీచమైన రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన అచ్చెన్నాయుడు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన 29 మంది సర్పంచ్‌లను ఇబ్బందులకు గురిచేశాడని, అలాగే 62 మంది ఫీల్డు అసిస్టెంట్లను, 55 మంది రేషన్ డీలర్లను, 40 మంది వెలుగు సీఎఫ్‌లను పార్టీ కక్షతో విధుల నుంచి తొలగించారని గుర్తు చేశారు. ఇప్పుడు మరలా ఏమొహం పెట్టుకొని వారిని టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారని ప్రశ్నించారు. గతంలో పంచాయతీలకిచ్చిన నిధులన్నీ జన్మభూమి కమిటీల పేరుతో బొక్కేశారని, ఇప్పుడు పారదర్శకంగా నిధులు అందుతున్నాయని తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో టెక్కలిలో విజయం సాధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు, హేమసుందరరాజు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, నాయకులు పేడాడ వెంకటరావు, సింగుపురపు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పేరాడ తిలక్ తదితరులు

'బాధ్యతాయుతంగా పనిచేయాలి'

మందస: ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ, రిసోర్స్ పర్సన్ పి.ఆనందరావు, ఈవోపీఆర్డీ కె.జయప్రకాశ్, బాలిగాం సర్పంచ్ తలగాన చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని బాలిగాం, మందస, హరిపురంలలో బుధవారం పర్యటించారు. మందసలో సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థకు ఉద్యోగులే ప్రధానమన్నారు. సమయపాలన పాటిస్తూ, విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు మంచి సేవలందించాలని సూచించారు. అనంతరం బాలిగాంలోని ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో మందస ఈవో అన్నెపు వెంకటసత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి పి.కల్పన, ఇంజినీరింగ్ అసిస్టెంట్ డి.సిద్ధార్థవర్మ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జి.పాపారావు పాల్గొన్నారు.



బాలిగాంలో మొక్కలు నాటుతున్న డీఎల్పీవో వెంకటరమణ

అర్మీ జవాన్ దాతృత్వం

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని మడేవానిపేట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ దున్న రేకులు దాతృత్వం చాటుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఆర్వో ఫిల్టర్‌ను వితరణగా బుధవారం అందజేశారు.

మంత్రి అప్పలరాజు పరామర్శ

మందస: మండలంలో ఇటీవల మరణించిన, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి కుటుంబాలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం పరామర్శించారు. బెంగుళూరులో సైంటిస్ట్‌గా పనిచేస్తూ కిల్లి సునీల్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించారు. దీంతో కుంటికోటలోని సునీల్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. అదేవిధంగా మఖరజోల గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు గుంట కృష్ణప్రశాంతి, తమ్మినాన సరోజిని, వెంకటవరదరాజపురం గ్రామానికి చెందిన బాడ లక్ష్మీనారాయణ, బి.జగన్నాథపురంలోని దున్న సాయమ్మ, బిడిమికి చెందిన తరిని సాహు, జుత్తు రూపావతి, జుత్తు ముఖలింగం, బడియా శ్రీను, నెమలిపురి మోహన్ మరణించగా వారి కుటుంబాలను కూడా పరామర్శించి సంతాపం తెలిపారు. పెద్దబిడిమికి చెందిన జుత్తు ప్రకాశ్, శ్రీరాంనగర్‌కు చెందిన కొండ రామారావు, వీరగున్నమ్మపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్‌లు దుంపల వైకుంఠరావు, బమ్మిడి ధర్మారావు, మార్పు భవానీ, పొట్టి ధర్మారావు, ఎంపీటీసీ వాయలపల్లి మాధవరావు, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న హరికృష్ణ, మార్పు కృష్ణమూర్తి, పలాస నుంచి పైల చిట్టి, ఉంగ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మఖరజోలలో పరామర్శిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

బీఎల్‌వోలకు సహకరించండి

కోటబొమ్మాళి: ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్న ఓటర్ల నమోదు, సవరణలు, తీసివేతలకు సంబంధించిన అంశాల్లో బీఎల్‌వోలకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, బీఎల్‌వోలతో అవగాహన సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతీ బీఎల్‌వో తాను సేకరించిన దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు చూపించి, వారి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రోణంకి మల్లయ్య, డీటీ ఆర్.మధు, ఆర్‌ఐలు శివరామకృష్ణ, పాగోటి హరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ఈశ్వరమ్మ

జోరుగా 'జగనన్న సురక్ష'

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకొచ్చారని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో బుధవారం నిర్వహించారు. 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పలాస: చినంచలలో ధ్రువపత్రాలు అందజేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



పలాస: అల్లుకోలలో జగనన్న సురక్ష నిర్వహిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: నగరంపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు



నందిగాం: పెద్దతామరాపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి, పేరాడ తిలక్



ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ పుష్ప తదితరులు



కవిటి: డి.గొనపపుట్టుగలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



మందస: భోగాపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ దానయ్య తదితరులు



కోటబొమ్మాళి: మహసాహెబ్‌పేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు



కవిటి: మాణిక్యపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

• సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఉద్యోగులకు మేలు జరుగుతోందని పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ రోణంకి సీతారాముల నాయుడు అన్నారు. ఈ మేరకు డిపో ఆవరణలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఉద్యోగులతో కలిసి బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ పినకాన వాలి, ట్రాఫిక్ సూపర్‌వైజర్ సుభాష్, వరహాలమ్మ, ధర్మారావు, చిరంజీవులు, శ్రీనివాసరావు, డీసీహెచ్‌రావు, డీఎస్ రావు, జేఆర్ రావు, కేకే రావు తదితరులు పాల్గొన్నారు.

– కాశీబుగ్గ

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

పీఎం పాలెం: చదువుకు తగ్గ ఉద్యోగం లభించలేదని జీవితంపై విరక్తితో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బోరవానిపాలెంలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కవిటి ప్రాంతానికి చెందిన కర్రి అప్పన్న సుధాకర్ (39) మధురవాడ సమీప బొట్టవానిపాలెం గ్రామంలో భార్య శారదతో నివసిస్తున్నాడు. వీరికి 2016లో వివాహం కాగా పిల్లలు లేరు. ఎంబీఏ పూర్తి చేసిన సుధాకర్ ఓ ప్రైవేటు కంపెనీలో రెండేళ్ల పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తన చదువుకు తగ్గ ఉద్యోగం కాదని వేరే ప్రయత్నాల్లో భాగంగా కొన్నాళ్లుగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఎంత ప్రయత్నించినా ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపానికి గురై బుధవారం తెల్లవారుజామున ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. ఉదయం లేచి చూసే ఉరికి వేలాడతున్న భర్తను చూసి భార్య శారద స్థానికులకు తెలియజేసింది. పోలీసులు వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలిస్తున్న సమయంలో సోషల్ ఉపాధ్యాయుడు పాడి రఘురాంకృష్ణ రిజిస్టర్‌లో సంతకం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా పనితీరు మారడం లేదని, ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని ఆర్డీవో టి.సీతారామమూర్తిని ఆదేశించారు. మండలంలో డ్రాపౌట్స్‌ను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంపై ఎంఈవో–2 చెరుకుపల్లి సత్యంకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ఆయనతో పాటు పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, తహశీల్దార్ మధుసూదన్ ఉన్నారు.



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

చెత్తను తరలించాలని వినతి

కాశీబుగ్గ: పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో నివాసాలు వద్ద ఉన్నటువంటి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సచివాలయ అధికారులకు పంచాయతీ యువత బుధవారం వినతిపత్రం అందించారు. అధిక మొత్తంలో చెత్త పేరుకుపోవడంతో పందులు, కుక్కలు, ఇతర జీవాలు అపారిశుద్ధ్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డపాడు యువజన సంఘం కార్యదర్శి మద్దిల నారాయణ, సభ్యులు గేదెల జగదీష్, నెయ్యిల యుగంధర్, కైలాష్, వీనిల్, సంపత్, గోపి, భీమారావు, వినోద్, ఉదయ్, శ్రీరాములు, ప్రవీణ్, సునీల్, గుణ పాల్గొన్నారు.